# చిన్నన్నయ్య సైకాలజీ

"ఒరేయి చంద్రం మన సూర్యం స్కూల్ ఫైనల్ ప్యాసయినాడురా", అని మా పెద్దన్నయ్య చిన్నన్నయ్యతో అన్నాడు.

"అలాగా" అంటూ చిన్నన్నయ్య తన ముఖంలో ఏ విధమైన మార్పూ చూపలేదు.

మా పెద్దన్నయ్య ఆశ్చర్యపోయేడు. "వాడ్ని పట్టణానికి పంపించాలి, కాలేజీ చదువుకి" అన్నాడు మా పెద్దన్నయ్య. ఏమన్నా వినిపించుకోనట్లు కమీజు వేసుకొని తన సొంత స్టోర్సుకు వెళ్ళిపోయేడు చిన్నన్నయ్య.

మా పెద్దన్నయ్య వ్యాపారం పడిపోయింది. చిన్నన్నయ్యది, ఏదో ఒక మాదిరిగా ఉంది. చిన్నన్నయ్యతో ఎక్కువ మాట్లాడడము సంభవించదు. వాడు ఎవ్వరితో సరిగ్గా మాట్లాడడు. మాట్లాడినా ముక్తసరిగా మాట్లాడి ఊరుకుంటాడు. ఒక్క విషయము మాత్రము చిన్నన్నయ్యలో గోచరిస్తుంది. జీవితములో తను అనుకొన్న గమ్యస్థానము చేరనట్లు బాధపడతాడు. చిన్నన్నయ్యని 'పెండ్లి చేసుకుంటావా' అంటే మాట్లాడడు. చిర్రుబుర్రుమంటాడు. ఇతనితో మాట్లాడడము మా యింటిలో అందరికీ భయమే. ఎవరివల్ల ఏ చిన్న తప్పు జరిగినా, సహించడు. ఎవరివల్ల తప్పు ఉన్నా, కుండ బ్రద్దలు కొట్టినట్టు మాట్లాడతాడు. ఒక్కొక్క సైములో వేదాంతిలాగా మాట్లాడతాడు.

మా చిన్నన్నయ్యని మా యింట్లో ఎవరూ అర్థం చేసుకోలేదు. 'చంద్రం కోపగొట్టివాడు' అని ఒక ముద్ర మా చిన్నన్నయ్య మీద పడింది. కాని వాడు ఇలాంటి స్వల్ప విషయాలకు లొంగిపోయే మనిషి కాడు. ఇంటిలోగాని, పొరుగులోగాని ఎవరికీ జడవడు. అనవసరంగా

## వై. కొండలరావు

తెలివితేటలు ప్రదర్శిస్తూ మాట్లాడే వారిని అసహ్యించుకుంటాడు. తన వ్యాపారంలో కూడా, యితర షావుకార్ల మాదిరిగా మత్తగా గొంతులుకోసేవాడిలాగా మాట్లాడడు. వ్యాపారలబ్జులు ఉపయోగించడు.

వాడిని మా బావ యింకో విధముగా అపార్థం చేసుకుంటాడు. ఆ స్టోర్సులో బావకూడా భాగస్వామి. చిన్నన్నయ్య ప్రవర్తన గురించి మా బావ రోజూ అక్కతో చెప్తూవుంటాడు. ఆమె ఈ విషయం గురించి చాలా బాధపడుతుంది. భర్తమాట త్రోసిపుచ్చి చిన్నన్నయ్యని సమర్థిస్తే, తమ్ముడ్ని వెనకవేసుకొచ్చావంటారని భయం.

వ్యాపార విషయంలో రోజు రోజుకీ బావకీ చిన్నన్నయ్యకీ మన స్పర్థలు ఎక్కువౌతున్నాయి. ఇది చూసి "ఏరా చంద్రం, నీవు వ్యాపారంమానివేసి ఎక్కడైనా గుమస్తాగిరికి కుదరకూడదురా" అంటారు అమ్మ, నాన్న. "విషయం తెలియకుండా మాట్లాడుతారు మీరు" అంటాడు చిన్నన్నయ్య. ఏదైనా పండుగవస్తే, కొత్త బట్టలు పసుపు అంటించి తొడుక్కోవాలిరా అంటే, వినడు. ఆ నాడు చాకలి తెచ్చిన, ఉతికిన బట్టలు వేసుకొంటాడు. ఒక్కొక్కప్పుడు వాడ్ని పిచ్చివాడనుకుంటారు. పండుగనాడు విస్తట్లో భోజనం చేయాలిరా అంటే, కంచంలో పెట్టమంటాడు. అన్నయ్య మనస్తత్వము అదోవిధంగా కనపడ్తుంది.

నేను కాలేజీచదువుకి విశాఖపట్నము వెళ్లిపోయేను. పట్నంలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరములూ చదవడానికి మా పెద్దన్నయ్య నాకు ఆర్థికసహాయం చేయడంలో చాలా చిక్కులుపడవలసివచ్చింది. పెద్దన్నయ్య వ్యాపారం బాగా చితికిపోయింది. వచ్చిన లాభమంతా నా చదువు ఖర్చులకు రెండు సంవత్సరముల లోనూ అయిపోయింది. రోజులు కష్టంతో గడుస్తున్నాయి. మా పబ్లిక్ పరీక్షలయిపోయినాయి. పెట్టే

(42-వ పేజీ చూడండి)

## ★ దాగుడు మూతలు ★

(39-వ పేజీ తరువాయి)

చిన్నమ్మ. "కేకెట్టు" అన్నది సుబ్బమ్మ వదిన.

నేను ఆడుకుంటున్నప్పటికీ ఈ మాటలు, నా చెవిలో పడుతున్నాయ్. చిన్నమ్మవచ్చి నన్ను సుబ్బమ్మవదిన కేకేస్తోందని చెప్పి లాక్కెళ్ళింది. భయపడవద్దన్నాడు విశ్వం. అయినా, నాగుండెలు "టువ్వా టువ్వా" మంటున్నాయ్.

"ఏరా! నీకు డబ్బు లెక్కడివి? దానికి బిస్కట్లు కొనిపెట్టావ్" ప్రశ్నించింది సుబ్బమ్మవదిన.

మాట్లాడ్డానికి భయంవేసింది. గట్టిగా నిలవేదీసి అడుగుతోంది. సమాధానం చెప్పలేక పోతున్నాను. "వాళ్ళమ్మ ఇచ్చిందేమో!" చిన్నమ్మ సమర్థించింది.

"కా—దు!" అన్నాను.

"మరెక్కడవి?" సుబ్బమ్మ వదిన నిక్కదీసింది. వెనకాలనించి మా అమ్మ ఈ గొడవచూసి... నేనేదో తప్పు చేశానని "వెధవా!.. మాటకి సమాధానం చెప్పవేం?" అని ఛెళ్ళున నా వీపుమీద చరిచింది.

ఆరునొక్క శృతిలో రాగము పల్లవింప, భయం బుప్పతిల "సుబ్బమ్మ వదినా నిన్నపొద్దున్న.. ఇచ్చిన డబ్బా ... బూ ..." అన్నాను.

"అదా ... దిగదుడుపు డబ్బు..." అని నాలుక కరచుకుంటూ అంది చిన్నమ్మ.

సుబ్బమ్మవదిన తెరచిననోరు తెరచినట్లుగానే ఉండిపోయింది. ముఖంలో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు. సుబ్బమ్మ వదినకేసి చురుక్కున చూసి, మా అమ్మ "ఎదటివాడికి బంధం వెయ్యబోతే మన కాళ్ళకే చుట్టుకుంటుంది" అంటూ రుసరుసా వెళ్ళిపోయింది.

పెళ్ళిఅయిన కొన్నాళ్ళకు మా అమ్మ చెప్పింది "సుబ్బమ్మవదిన గారిపిల్ల పోయిందిరా" అని

నాకు చాలా విచారం వేసింది. "అమ్మా;... ఆడబ్బు చంపిందేమిటే?" అన్నాను.

"తప్పు! అల్లాంటి డబ్బు నూతిలో పారెయ్యాలి..." అంది.

"విశ్వం... వాళ్ళ సాయిబు నడిగాడే! నాకు ఒకడబ్బు దిగతుడిచి వదినఇచ్చిన మరోడబ్బుతో

## ★ చిన్నన్నయ్య సైకాలజీ ★

(40-వ పేజీ తరువాయి)

బెడ్డింగ్ సర్దుకొని మా గ్రామము రామాపురము వచ్చేసేను. మా నాన్న, అమ్మ ఎంతో ఆనందించారు.

మధ్యాహ్నం అన్నయ్య కొట్టు దగ్గర్నుంచి భోజనమునకు వచ్చేడు. "ఏరా, సూర్యం ఎప్పుడొచ్చావు" అన్నాడు.

"వచ్చి ఒకగంట అయింది, అన్నయ్యా" అని జవాబిచ్చేను.

"చిక్కిపోయేడురా" అంది మా అమ్మ.

రెండునెలలు గడిచాయి. ఒక రోజున పరీక్షాఫలితాలు ప్రకటించేరు. కాలేజిలో మా గ్రూప్‌లో, నా ఒక్కడికే క్లాసువచ్చింది. ఈ సంగతి తెలవగానే, చిన్నన్నయ్య చెంగున వచ్చి "సూర్యం, నీది ఫస్టు క్లాసురా" అని ఎక్కడలేని ఆనందంతో నన్ను కౌగలించుకొన్నాడు.

"ఒరేయి సూర్యం, నీకు స్కూల్ ఫైనల్లో మార్కులు సామాన్యంగా వచ్చాయని, అప్పుడు అలా అనుకున్నాను. ఇంటర్మీడియట్ లో అన్నీ యింగ్లీషులో వుంటే ఏమి ప్యాసవుతావు అనుకున్నాను. నీవు కష్టపడి క్లాస్‌లో పాసయినావు. నేను కష్టపడకుండా, రెండవఫారం రెండుసార్లు దండయాత్ర చేసేను. అందుచేత నన్ను చదువుమానిపించి, బావతో వాటాదారుగా స్టోర్సులో వుంచేరు. అప్పటినుంచి నాకు యింటిలో అమ్మ, నాన్న మీద కోపంరా" అని మనస్సు విప్పి నాతో అంతా చెప్పాడు.

"ఒరేయ్, సూర్యం, నీవు బి. ఏ. ఆనర్సు పరీక్షకు వెళ్ళి, లెక్చరరు అవ్వాలిరా" అని నవ్వుతూ అన్నాడు.

ఇంటిలోకి వస్తున్న మా పెద్దన్నయ్య ఈసంభాషణ విని చాలా సంతోషించేడు. "ఇకనుంచి నీ మదరాసు చదువంతా నాబాధ్యత. నీకెంత డబ్బుకావలసినా స్టోర్సుకి ఉత్తరములు వ్రాస్తాండు" అని మా చిన్నన్నయ్య అన్నాడు.

పెద్దన్నయ్య, వదినె ఒకరి ముఖం ఒకరు చూసుకొని నవ్వుకున్నారు. మాఅమ్మ నాన్న నవ్వుకున్నారు. ఇంతలో మాచెల్లాయి, "అన్నయ్యా కాళ్ళు కడుక్కొని, భోజనాలకు లేవండి" అని పిలిచింది. మేమంతా లేచాము. ★